DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 30-04-2026

## ముష్కిన్ చెరువులో నిర్మాణాలు వద్దు

- 10 రోజులు గడువిచ్చిన హైడ్రా అధికారులు
- తాత్కాలిక షెడ్డుల్లో ఉన్నవారితో నేరుగా చెప్పిన హైడ్రా
- ఎఫ్టీఎల్ పరిధిని పరిరక్షించేందుకు హైడ్రా చర్యలు



10



- కాకతీయుల కాలంలో నిర్మించబడిన పంచకూటాలయం
- పునర్నిర్మాణం పేరుతో ఆలయాన్ని విప్పి కుప్ప పెట్టిన పురావస్తు శాఖ..
- ఎరుకలను ఏకం చేసి 2018 నుంచి జాతర నిర్వహిస్తున్న లోకిని రాజు
- నాలుగు రాష్ట్రాల నుంచి తరలి రానున్న ఎరుకల కులస్తులు



# నాంచారమ్మ జాతరకు సర్వం సిద్ధం...

10

## రేపటి నుంచి జాతర...

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవంగా నిర్వహించబడే ఎరుకల నాంచారమ్మ జాతర కు సర్వం సిద్ధమైంది. మే 1 నుంచి వారం రోజుల పాటు జాతరను నిర్వహించేందుకు ఎరుకల కులస్తులు ఏర్పాట్లు చేశారు. తెలుగుజాతిని ఏకం చేసి పరిపాలించిన కాకతీయుల కాలంలో రామప్ప దేవాలయం తో పాటు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల్లో 800 సంవత్సరాల క్రితం ఎరుకల నాంచారమ్మ పంచకూటాలయం దేవాలయం నిర్మించబడింది.

డి డి 9 వార్త, వెంకటాపూర్ :



## బుద్వేల్‌లో విద్యుత్ నిత్యం కోతలు



7

- ఎప్పుడూ పోతుందో - ఎప్పుడూ వస్తుందో తెలియని పరిస్థితి
- ఎండకు జనం ఉడికిపోతుంటే ఏసీ గదుల్లో విద్యుత్ ఉన్నతాధికారులు..?
- నరకప్రాయంగా మారిన వైనం
- ఉక్కపోతతో జనం విలవిల
- బిల్లుల వసూళ్లలో ఉన్న ఉత్సాహం - సరఫరాలో ఎందుకు లేదు?

## శంషాబాద్ లో నకిలీ 'ఆపిల్' గుట్టురట్టు




11

- ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్
- రిమాండ్ తరలింపు,కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- ప్రజలను మోసం చేస్తున్న భారీ ముఠా







# పదవ తరగతి ఫలితాల్లో వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రభంజనం

**డీ డీ 9 వార్త, ములుగు :**

పదవ తరగతి ఫలితాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం రెండు గంటలకు విడుదల కావడం జరిగింది ఆ ఫలితాలలో వెంకటాపూర్ మండలంలో అన్ని పాఠశాలల యజమాన్యంలో వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జరుపుల అంజలి 560 మార్కులు సాధించి మండల మొదటి టాపర్ గా నిలిచారు. మెట్టు జయశ్రీ556 సాధించి మండల రెండవ టాపర్ గా మరియు రాయవేన శ్రీజ553 మార్కులు సాధించి మండల మూడవ టాపర్ గా ఉన్నత పాఠశాల వెంకటాపూర్ పాఠశాల సాధించడం ప్రభంజనానికి నిదర్శమని చెప్పవచ్చును. 100% రిజల్ట్ మరియు 40 మంది విద్యార్థులలో 15 మంది పైగా 500 మార్కుల పైచిలుకులు సాధించిన ఘనత ఉన్నత పాఠశాల వెంకటాపూర్ కే సాధ్యమైందని చెప్పవచ్చును.మండల టాపర్ గా నిలిచిన జరుపుల అంజలికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాధాయిని,ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే సంకల్పంతో ముందుకు వెళితే ఇలాంటి ఫలితాలు పునరావృతం అవుతాయని తెలియజేయవచ్చును కనుక ప్రభుత్వ పాఠశాలలో మంచి సత్ఫలితాలు వస్తున్నందున తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపాలని ఆ దిశగా మేధావుల యొక్క అడుగులు ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి ఫలితాలు



ఎన్నో ఎన్నెన్నో రావడంలో వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకే సొంతమని తెలిపారు. ఇలాంటి ఫలితాలు రావడంలో సహకరించిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు, డిఎన్ఆర్ ట్రస్ట్ మరియు ఆర్ డి టి ట్రస్ట్ మీడియా మిత్రులకు మండల విద్యాశాఖాధికారి కి ఎంపీడీవో, ఎమ్మార్వో గార్లకు వెంకటాపూర్ గ్రామ ప్రజలు మరియు అన్ని డిపార్ట్మెంటులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.రాధిక మరియు సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో

**మంగపేట ఏప్రిల్ 29డీడీ 9 వార్త**

ఘనంగా బ్రహ్మోత్సవాలు ములుగు జిల్లా మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. 27042026నుండి 06062026 వరకు నిర్వహించబడుతున్న ఈ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అయిన బుధవారం (2904 2026) ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.

ఉదయం 9 గంటలకు వేణుగోపాల స్వామి స్నపనం, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను భద్రాచలం సీతా రామచంద్ర స్వామి దేవస్థానం కు చెందిన అర్చకులు అమరవాది మురళీకృష్ణాచార్యుల బృందం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు దేవతా ఆహ్వానం, భేరి పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. వీరస్వామి , ఉత్సవ కమిటీ చైర్మన్



సురేష్ , కమిటీ సభ్యులు, దేవస్థానం అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

# BRS పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలి

- **నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ దీక్షగా పనిచేయాలని పిలుపు..**

**మణుగూరు. ఏప్రిల్ 29**
**(డి డి 9వార్త)**

త్వరలో జరగబోయే BRS పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని పినపాక నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఈ మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతం చేయుటకు నాయకులు, కార్యకర్తలు నడుం బిగించి అకుంఠిత దీక్ష తో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తక్షణమే జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలోని ప్రతీ గ్రామపంచాయతీలో జెండాదిమ్మెలకు గులాబీరంగు వేసి దిమ్మెలపై BRS పార్టీ స్లొగన్స్ రాయించి, జెండా దిమ్మలను రెడీ చేయవలసిందిగా రేగా కాంతారావు ఆదేశించారు.

ఈ కార్యక్రమాలలో అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, TBGKS నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ PACS అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, SC, ST, BC, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భాగస్వామ్యులై ఈ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# పది ఫలితాల్లో మండల టాపర్ గా ఆదర్శ హై స్కూల్ విద్యార్థి

**మంగపేట, ఏప్రిల్29 డీడీ 9 వార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంగపేట మండలంలోని కమలాపురం ఆదర్శ హై స్కూల్ కు చెందిన సి హెచ్. సాత్విక్ చరణ్ కు 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచాడు. మొత్తం 42 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 26 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయని వంద శాతం ఉత్తీర్ణత సాధించమని అదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ వల్లూరిపల్లి ప్రసాద్ తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విభాగం లో రాజుపేట పిఎం శ్రీ హై స్కూల్ లో మండల టాపర్ గా బొంగు గౌరీ ప్రియ 574 మార్కులు సాధించారు.



# ఇసుక మాపియా వెనుక దొరలు ఎవరు దొంగలు ఎవరు

**మంగపేట ఏప్రిల్ 29డీడీ 9 వార్త**



ములుగు జిల్లాలో గోదావరి తీరంలో మంగపేట, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మండలంలో ఉండగా వీటిలో మూడు మండలాలు పూర్తిగాను రెండు మండలాలు పాక్షికంగాను వన్యప్రాణులు అభయరన్యానికి ఏకో సెన్సిటివ్ జోన్లో ఉన్నాయి ఫలితంగా వెంకటాపురం మంగపేట మండలంలోని కొంత ప్రాంతంలో మాత్రమే నిష్కరించులకు అనుమతులు ఆదివాసీ ఇసుక క్వారీలకు పర్మిషన్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు మాత్రమే ఇసుక క్వారీలకు పర్మిషన్ ఇవ్వాలి. పోలవరం భద్రాచలంపరిధిలో ప్రాజెక్టులకు ఇస్తున్నటువంటి అనుమతిలు. ములుగు జిల్లాకు ఇసుక పర్మిషన్ ఇవ్వకూడదు అని (పిసా) చట్టం అనుసరించి వ్యతిరేకం అనుమతులు ఈవకూడదు ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేస్తూ మాట్లాడుతున్నారు. ఏజెన్సీలో ఇసుక క్వారీలకు 10లక్షలునుండి 20లక్ష లువరుకు క్వాంటిటీ ఇవ్వడం వలన గిరిజన గిరిజనేతరుల సన్న చిన్న కారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఎందుకంటే ఇసుక ఎక్కువ క్వాంటిటీలు ఇవ్వడం వలన ఇసుక తవ్వకాలు లోతుగా తీయడం వలన గోదావరి నదిలో నీరు ఉండకుండా అడుగు అంతడంతో రైతులు పంటలు పండించాలని వేసుకున్న బోర్ల నుండి నీరు అందక పంటలు పండించడానికి అంతరాయం కలుగుతుంది మోటార్లు నడవడం లేదు పంటలు దిగుమతి రావడం లేదు రైతులు అప్పుల పాలవుతున్నారు.సంబందించిన అధికారులు భూగర్భ అధికారులు.మరియు నీటి పారుదల అధికారులు.ఏజెన్సీలో ఉండబడిన గిరిజన గిరినేతర్లు పంటలు పండించుకొని బ్రతికేవారు కాబట్టి నీటి జలాలు అడుగంటి పోతే పంటలు పండించడానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రజలకు పనులు లేక వలస కార్మికులు మారుతారు. ఏజెన్సీలో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక క్వాంటిటీలు రెండు లేదా ఐదు లక్షలకు మించకుండా పర్మిషన్ ఇవ్వాలని ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా డీలి సెంటింగ్ పర్మిషన్ ఇచ్చి చేస్తే మాత్రం త్వరలో రాస్తారోకోలు ఉద్యమాలు చేస్తాము ఇలాంటి డీలి సెంటింగ్ అనుమతులు నిలిపివేయాలని. ఇట్టి విషయంపై ములుగు జిల్లా కలెక్టర్ త్వరగా స్వందించి రెండు లేదా ఐదు లక్షల వరకు మాత్రమే ఇసుక క్వారీలకు పర్మిషన్ ఇవ్వాలి పోలవరం భద్రాచలం సర్కిలలో ఇస్తున్నటువంటి పర్మిషన్ ఇక్కడ ఇవ్వకూడదు ఇక్కడ ఎందుకు ఇస్తారు ఏజెన్సీ గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా పర్మిషన్ ఇస్తే రాస్తారో కాలు ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తూ తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమం లో ఆదివాసీ ప్రజాసంఘాలు జేఏసీ నాయకులు అన్నీబోయిన సమ్మయ్య.ఆకా తిరుమలరావు. గొప్ప చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో శ్రీ విజ్ఞాన్ హైస్కూల్ ప్రభంజనం..




**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. ఈ సంవత్సరం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలం లోని గుట్ట మల్లారం లో గల శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ పదవ తరగతి ఫలితాలలో మరోసారి విజయకేతనం ఎగురవేసింది. ఈ విద్యాసంవత్సరంలో నిర్వహించిన SSC పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా 578 మార్కులు సాధించిన విద్యార్థి వాసం.కార్తీక్ మణుగూరు మండల స్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకోవడం విశేషం. అలాగే 564 మార్కులు సాధించిన సిద్ధు మెరుగైన ఫలితాన్ని నమోదు చేయగా, 500కి పైగా మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారు. ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీ సాంబశివ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీరాములు, దుర్గాదేవి, మార్తా, చరణ్ తదితరులు అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల సహకారం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఘనవిజయం..

- **ఎస్.ఎస్. సి ఫలితాల్లో 98.61% జయకేతనం**







**గోవిందరావుపేట, ఏప్రిల్ 29 (డి డి 9 వార్త)**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ఈ ఏడాది ఎస్. ఎస్. సి ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబర్చి విద్యారంగంలో తమ ప్రత్యేకతను మరోసారి నిరూపించాయి. 202526 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జైత్రయాత్ర కొనసాగించి 98.61 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 283 మంది విజయకేతనం ఎగురవేశారు.

బాలురలో 135 మంది పరీక్షలు రాయగా 132 మంది ఉత్తీర్ణులై మంచి ఫలితాలు నమోదు చేశారు. అయితే బాలికలు మరోసారి తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. 152 మంది బాలికల్లో 151 మంది ఉత్తీర్ణత సాధించి విద్యలో తమ ఆధిపత్యాన్ని ఘనంగా చాటారు.

మండల స్థాయిలో అత్యధిక మార్కులతో కేజీబీవీ చల్వాయి విద్యార్థి కె. నిహారిక,562 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, టీజీ మోడల్ స్కూల్ చల్వాయి విద్యార్థిని,ఎస్. అక్షయ 557 మార్కులతో ద్వితీయ స్థానం, జెడ్పీహెచ్ఎస్ చల్వాయి విద్యార్థి వి. పూజ,552 మార్కులతో తృతీయ స్థానం దక్కించుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన బోధనకు నిదర్శనంగా మండలంలోని ఏడు పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. జెడ్పీహెచ్ఎస్ చల్వాయి, జెడ్పీహెచ్ఎస్ పస్రా, జెడ్పీహెచ్ఎస్ దుంపెల్లగూడెం, జెడ్పీహెచ్ఎస్ బాలికల గోవిందరావుపేట, ఏహెచ్ఎస్ కర్లపల్లి, ఏహెచ్ఎస్ ప్రాజెక్ట్ నగర్, కేజీబీవీ చల్వాయి పాఠశాలలు ఈ ఘనతతో ప్రభుత్వ విద్యాసంస్థల ప్రతిష్ఠను మరింత పెంచాయి. ఈ ఫలితాల వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కీలకంగా నిలిచాయని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని మరింత బలపరిచేలా వచ్చిన ఈ ఫలితాలు గోవిందరావుపేట మండలాన్ని విద్యా రంగంలో ఆదర్శంగా నిలబెట్టాయి.






# గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఎమ్మెల్యే పాయం బిజీ షెడ్యూల్..

- **అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లు పంపిణీ..**
- **లబ్ధిదారులకు మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందజేత.**

**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం నాడు గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా మండలాల్లోని రైతు వేదికలందు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని సుమారు 98 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు. అదేవిదంగా 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులను అందజేశారు. మరియు 8 మంది లబ్ధిదారులకు రెండు లక్షల ఎనభై వేల రూపాయల విలువైన CMRF చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ సేవలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అందిస్తున్నారని, వారికి సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవలు మరింత వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ,వ్యక్తిగత వివరాలను కాపాడుకోవాలని సూచించారు. పిల్లల భద్రత (Child Safety) మరియు రక్షణ (protection) పై శ్రద్ధ తీసుకోవాలని, యువత వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వోలు, ఎంపిడిఓలు, ఐసిడిఎస్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు,సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మే డే రోజున ఉపాధి కార్మికులకు సెలవు ఇవ్వాలి సీపీఎం డిమాండ్

**వాజేడు, ఏప్రిల్ 29 (డీడీ9 వార్త):**

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా మే 1న ఉపాధి హామీ కార్మికులకు సెలవు ప్రకటించాలని సీపీఎం పార్టీ వాజేడు మండల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు.


సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి మాట్లాడుతూ... మే డే అనేది కార్మికుల హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచిన చారిత్రక దినమని తెలిపారు. అలాంటి రోజున కార్మికులతో పని చేయించడం సరైంది కాదని, మే డే ప్రాముఖ్యతను తగ్గించే చర్య అవుతుందని అన్నారు.

అలాగే ఉపాధి పనులు జరిగే ప్రదేశాల్లో కనీస వసతులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు, విశ్రాంతి టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక పలు మాసాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. బిల్లులు ఆలస్యమవడం వల్ల కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దామోదర్, బచ్చల కృష్ణబాబు, నరేష్, మహేందర్ పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు

- **కృత్రిమ కొరతను సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు**
- 
- **పెట్రోల్, డీజిల్ నిల్వలపై జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు : ఎస్పీ రోహిత్ రాజు**

**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త)**




పెట్రోల్,డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. కొంతమంది అధిక ధరలకు విక్రయించాలనే దురుద్దేశ్యంతో కృత్రిమ కొరతను సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని,వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సంయమనం పాటించాలని కోరారు.ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో గానీ,ఇతర ప్రదేశాల్లో గానీ ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా,అధిక ధరలకు విక్రయించినా,వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పెట్రోల్,డీజిల్ లేదనే వదంతులు నమ్మి ఇండ్లలో పెట్రోల్,డీజిల్ నిల్వలు చేసుకోవద్దని,అవసరమైన మేరకే మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలియచేశారు.

# మిషన్ భగీరథ పైపు లైన్ మీద నూతన రోడ్డు నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్,,!

- **పట్టించుకోని అధికారులు**
- **9వ వార్డ్ కౌన్సిలర్ గండ్రకోట వాణి కుమార్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

PR నిధుల కింద మున్సిపాలిటీ కార్యాలయం ముందు నుండి దళిత కాలనీ వరకు మరియు పత్తిపల్లి రోడ్డు ఆనుకొని గొల్లవాడ నుండి దళిత కాలనీ వరకు రోడ్డు విస్తరణను 50 ఫీట్ల వరకు CC రోడ్డు నిర్మాణం సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులు ప్రారంభం చేశారు. ,అయితే గతంలో 12 ఫీట్ల తోటి CC రోడ్డు వేసి దాని పక్కనే మిషిన్ భగీరథ పైప్ లైన్ వేయడం జరిగింది ప్రస్తుతం ఆ పైపులైన్ నీ తీసి రోడ్డు విస్తరణ జరిగే దూరంలో సవరణ చేసి ఆ పైప్ లైన్ వేయాల్సి ఉంది... కానీ కాంట్రాక్టర్ ఆ పాత పైప్ లైన్ తీసి మళ్లీ వేయుటకు అయ్యే ఖర్చు ఎస్టిమేషన్ ఎక్కువ అవుతుంది అనే దృష్ట్యా గతంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ మీదనే రోడ్డు వేస్తూ వెళ్తున్నారు...

,,ఈ విషయం మున్సిపాలిటీ కమిషనర్ కి కంప్లైంట్ చేస్తే ఇది నా పరిధి కాదు పంచాయతీరాజ్ శాఖ , వారిది అన్నారు..

పంచాయతీరాజ్ శాఖ కి ఇన్ వర్డ్ ద్వారా EE గారికి అప్లికేషన్ పెడితే ఇది మాది కాదు మిషన్ భగీరథ వారిది అన్నారు మళ్లీ అక్కడ నుండి మిషన్ భగీరథ ఈఈ మాణిక్యరావు గారికి అప్లికేషన్ ఇస్తే మున్సిపాలిటీ పరిధి కమిషనర్ గారే చూడాలి ఇది మాది కాదు

మాది కేవలం గ్రామీణ ప్రాంతం మాత్రమే అని, ఈఈ గారు అన్నారు

ఒకరి మీద ఒకరు భారం వేస్తూ



చోద్యం చూస్తూ ఉంటే నూతన రోడ్డు నిర్మాణం నీ కాంట్రాక్టర్ చేసుకుంటూ వెళ్తే భవిష్యత్తులో మిషన్ భగీరథ పై ప్ లైన్ లీకేజీ సమస్య వచ్చినప్పుడు లేదా రిపేర్లు వచ్చినప్పుడు మళ్ళీ నూతనంగా వేసిన రోడ్డు ని పగలగొట్టవలసి వస్తుంది. ఆ రోడ్డు కాస్త గుంతల మయం అవుతుంది. కోట్లు ఖర్చు పెట్టి వేసే రోడ్డు కనీసం పది కాలా లపాటు ఉండాల్సిన అవసరం ఏ అధికారికి కనిపించడం లేదా? తక్షణమే దీనిని ఎవరు సవరిస్తారో కాంట్రాక్టర్ కి ఆదేశాలు ఇవ్వవల సిందిగా మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ విధంగా ప్రజల ధనమును దుర్వినియోగం చేయవద్దని పదేపదే మరమ్మత్తుల పేరిట కోట్ల రూపాయలను మళ్లీ వె చ్చించడం కన్నా ప్రాథమిక దశలోనే మిషన్ భగీరథ పైపులైన్ ని ప్రస్తు తం ఉన్న చోటు నుండి తీసి రోడ్డు వెడల్పు అవుతున్న చివరి భాగానికి కొలతల ప్రకారం వేయించవలసిం దిగా ములుగు మున్సిపల్ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.







# ఓసిపి-2లో కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ దృష్టి

- **మేనేజ్మెంట్‌తో చర్చలు – సమస్యల పరిష్కారానికి హామీ**
- **డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు పర్యటన**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 29 (డిడి9 వార్త):**

ఈ రోజు ఓసిపి 2ను సందర్శిం చిన ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకు న్నారు. అనంతరం మేనేజ్మెంట్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మేనేజ్మెంట్ సమస్యలపై సానుకూ లంగా స్పందిస్తూ వాటిని త్వరితగ తిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్. సి రెడ్డి, పిట్ సెక్రటరీ ఎం. సురేష్‌తో పాటు యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన 100 కుటుంబాలు..

- **BRS సర్పంచ్ భూక్యా మంగమ్మ సహా 4, 5, 7 వార్డుల సభ్యులు కాంగ్రెసు పార్టీలో చేరిక..**
- **ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చి, తమ ప్రాంత అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు వెల్లడి..**

**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలంలోని రోల్లగడ్డ తండాలో ఈ రోజు రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుం ది. BRS పార్టీకి చెందిన సర్పంచ్ భూక్యా మంగమ్మ గారు, 4, 5, 7 వార్డు సభ్యులు మరియు సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్టీ లోకి చేరిన వారందరికీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమా లు ప్రజలకు చేరువ కావడంతోనే ఈ చేరికలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. నియో జకవర్గ అభివృద్ధి మరియు ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖదీర్, జిల్లా ఉపాధ్య క్షులు ముత్తయ్య, మండల అధ్యక్షులు ధారా అశోక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జేఎన్టీయూ కార్మికుల సమస్యల పై వినతి...స్పందించిన తొట్ల తిరుపతి యాదవ్

- **స్వీపర్, సానిటైజర్ కార్మికుల వేతనాల సమస్యలపై ఆందోళన**
- **వీడీఏ చెల్లింపులపై చర్యలు తీసుకుంటామని హామీ**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 29 (డిడి9 వార్త):**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో జేఎన్టీయూ కాలేజీలో పనిచేస్తున్న స్వీపర్ మరియు సానిటైజర్ కార్మికులు తమ సమస్యలపై మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయిం చిన విధంగా పెరిగిన వీడిఏ ఇప్ప టివరకు చెల్లించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలతో కష్టపడి పనిచేస్తున్న తమకు రావలసిన హక్కులను కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు.

దీనిపై స్పందించిన తొట్ల తిరుపతి యాదవ్ కాలేజీ యాజ మాన్యంతో స్వయంగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకుడు వెంకన్నతో పాటు కార్మి కులు పాల్గొన్నారు.

# సింగరేణి హైస్కూల్ విద్యార్థుల అద్భుత ఫలితాలు

- **97.87% ఉత్తీర్ణత – జి.ఎం. డి. లలిత్ కుమార్ అభినందనలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 29 (డిడి9 వార్త):**

గోదావరిఖని సెక్టార్IIలోని సింగరేణి కాలరీస్ హైస్కూల్ (ఎయిడెడ్) విద్యార్థులు ఏప్రిల్ 2026లో జరిగిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరి చారు. పాఠశాల మొత్తం 97.87% ఉత్తీర్ణత సాధించి మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది. మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రుకాగా, 46 మంది ఉత్తీర్ణులయ్యా రు. అన్ని సబ్జెక్టుల్లో 100% ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది. పాఠశాల టాపర్లుగా ఆర్ల వశ్యాలిక (545), గుంటుక సిరివల్లి (538), పుట్టా శివ చరణ్ (527), ఓరుగంటి మేధాశ్రీ (524), రేపాల శ్రీవల్లి (506), బవండ్లపల్లి వినుత వర్ధిని (502), తలారి అభిషేక్ (502) నిలిచారు. ఈ విజయంపై ఆర్.జి1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి పాఠశా లకు మంచి పేరు తెచ్చిన విద్యార్థుల ను, వారికి అండగా నిలిచిన తల్లిదం డ్రులను అభినందించారు. అలాగే ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌తో పాటు ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సా ధించాలని ఆకాంక్షించారు.











## జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రధాన లక్ష్యం.

**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త)**

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాలను ప్రత్యేక దృష్టి ఉన్న జిల్లాలుగా గుర్తించడం జరిగింది. గతంలో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పుడు నివసించే యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా మంగళవారం కొంగరకళాన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభమైన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గిరిదర్శక్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. భద్రాచలం,పర్ణశాల,కిన్నెరసాని వంటి ఆధ్యాత్మిక,ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలు కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువకులను గుర్తించి వారికి తగిన శిక్షణను ఇప్పించి ఇట్టి పర్యాటక స్థలాలలో వారిని నియమించే కార్యక్రమమే ఈ గిరిదర్శక్.

మొదటి విడుతలో భాగంగా పదిమంది యువకులను గుర్తించడం జరిగింది.

## పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో తొలి స్థానం

- **విద్యార్థులకు అభినందనలు తెలిపిన పన్నాల ఎల్లారెడ్డి**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 29( డి డి 9 వార్త )**

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ములుగు జిల్లా 99.30 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని పిఎసిఎస్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. జిల్లా విద్యా ప్రగతికి ఇది చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ములుగు జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపాయని కొనియాడారు.

ప్రజా ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు తీసుకున్న చర్యలు ఫలితాల రూపంలో కనిపిస్తున్నాయని అన్నారు. ములుగు జిల్లా నుంచి మంత్రి దనసరి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తూ విద్యాభివృద్ధికి కట్టుబడి పనిచేయడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు.

రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేసిన మంత్రి సీతక్కకు, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు, జిల్లా విద్యాశాఖ సిబ్బందికి, కలెక్టర్‌కు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే ఫలితాలు ఆశించిన విధంగా రాని విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్య సందేశం ఇస్తూ - ఫలితం ఏదైనా పిల్లలను హత్తుకుని ప్రోత్సహించాలని సూచించారు. ఈ ఫలితాలు జీవితాన్ని నిర్ణయించేవి కావని, ఇది కేవలం భవిష్యత్ ప్రయాణంలో ఒక చిన్న మలుపు మాత్రమేనని పేర్కొన్నారు. మార్కులు తక్కువ వచ్చాయని లేదా ఫెయిల్ అయ్యామని నిరాశకు లోనవ్వొద్దని, ప్రాణాలు తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కాదని స్పష్టం చేశారు. “ఓటమి అనేది గెలుపుకు తొలి మెట్టు... జీవితానికి ముగింపు కాదు” అని పన్నాల ఎల్లారెడ్డి విద్యార్థులకు ధైర్యం చెప్పారు.



## ఎస్ఎస్‌సిలో వాసవ్య విద్యాలయం విజృంభణ...టౌన్ టాప్

- **నాలుగు దశాబ్దాల నాణ్యమైన విద్యకు ఫలితంగా ఘన విజయం**
- **విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషికి ఫలితంగా అగ్రస్థానం**






**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 29 (డిడి9 వార్త):**

గోదావరిఖని విద్యా రంగంలో 1983 నుండి విశిష్ట సేవలందిస్తున్న వాసవ్య విద్యాలయం ఈ సంవత్సరం ఎస్ఎస్‌సి బోర్డు పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించి పట్టణంలోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు మరోసారి విజయంగా వికసించాయి. ఈ సంవత్సరం విద్యార్థులు ప్రతిభావంతమైన ఫలితాలు సాధించారు. కార్తిక (584), సుధిక్ష (569), శివాని (565), యజ్ఞశ్రీ (554), నేహా (529), సూర్య శ్రీ (527), అనుగ్న (519), మనసా (513), సాత్విక్ (508), వెన్నెల (502), స్ఫూర్తి (472), మిన్ను (419) మార్కులు సాధించారు.

ఈ విజయానికి విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసమే కారణమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

వాసవ్య విద్యాలయం విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న విద్యా సంస్థగా నిలుస్తోంది. 1983లో ప్రారంభమైన ఈ విద్యా ప్రయాణం ఇప్పటికీ అదే నిబద్ధతతో ముందుకు సాగుతోంది. స్కూల్ చైర్మన్ బండి చంద్రమౌళి ఆధ్వర్యంలో, డైరెక్టర్ బండి విక్రమ్ వర్మ ఆధునిక ఆలోచనలతో ప్రత్యేక శిక్షణ అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని నిర్వాహకులు తెలిపారు.





## మైసమ్మ ఆలయంలో విగ్రహ పునః ప్రతిష్ఠ---

- **ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే**
- **మైసమ్మ తల్లి ఆశీస్సుల కోసం భారీగా భక్తుల రాక**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 29 (డిడి9 వార్త):**

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు అంతర్గం మండలంలోని నూతన దారి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తి శ్రద్ధల మధ్య జరిగిన ఈ మహోత్సవంలో స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజల విశ్వాసాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రాంత ప్రజలందరికీ దారి మైసమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.





## బాల కార్మికుల నిర్మూలనే లక్ష్యం

- **ఆరాంఘర్ పిస్తా హౌజ్ హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు**
- **కార్మికుల పత్రాలు పరిశీలించి పలు సూచనలు చేసిన అధికారులు**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 29 డిడి 9 వార్త**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా

ఆరాంఘర్ పిస్తా హౌజ్ హోటల్లో అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. డీపీఓ స్వాతి, జిల్లా బాలల రక్షణ అధికారి సంతోష,పోలీస్ శాఖ నుంచి ఏఎస్ఐ రాజ్‌కుమార్,సీఓ లక్ష్మణ్ తమ సిబ్బందితో కలిసి ఈ ఆకస్మిక సోదాల్లో పాల్గొన్నారు.ఈ తనిఖీల సందర్భంగా పిస్తా హౌజ్ హోటల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను,వారి ఆధార్ కార్డులను అధికారులు నిశితంగా పరిశీలించారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా చిన్నారులను పనిలో పెట్టుకున్నారా అనే కోణంలో తనిఖీలు చేపట్టారు.

అనంతరం హోటల్ నిర్వాహకులతో అధికారులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హోటళ్లలో చిన్నారులను పనిలో పెట్టుకోవడం నేరమని,బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారుల అక్రమ రవాణా,వారిపై జరుగుతున్న వేధింపుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

లాడ్జ్‌లలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా చిన్నారుల పట్ల అమానుషంగా ప్రవర్తించినా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. చిన్నారుల భద్రత సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిరంతర ప్రక్రియలా కొనసాగుతాయని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.





# శంఖుస్థాపనకే పరిమితమైన సీసీ రోడ్డు

- **కిస్మత్‌పూర్ భగత్ సింగ్ కాలని ప్రజల అవస్థలు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని కిస్మత్‌పూర్ భగత్ సింగ్ కాలనీలో అభివృద్ధి పనులు 'ఒక అడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కి 'అన్నట్లుగా తయారయ్యాయి.కాలనీలో రూ.20 లక్షల పై చిలుకు సీసీ రోడ్డు నిర్మాణపనులకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంఖుస్థాపన చేసి దాదాపు 10 నెలలు గడుస్తున్నా,నేటికీ పనులు పూర్తికాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కంకర తేలి - కష్టాలు మిగిలి**

రోడ్డు పనుల కోసం నెలల క్రితమే కంకర పోసి అలాగే వదిలేయడంతో వాహనదారులు, బాటసారులు రాకపోకలు సాగించేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో చున్నారు ఆరు బయట ఆడుకోవడానికి వీలు లేకుండా పోయింది.కంకర రాళ్ల వల్ల కిందపడి గాయాలవుతాయని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.ద్విచక్ర వాహనాదారులు కంకరపై అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. కార్లు వెళ్లే సమయంలో కంకర రాళ్లు ఎగిరివచ్చి తగ్గుతున్నాయని వాపోతున్నారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు రవీందర్ కుమార్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. శంఖుస్థాపన ఆర్భాటం తప్ప పనుల్లో వేగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు,సంబంధిత కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వీడి, తక్షణమే పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని,కాలనీవాసుల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**వారం పది రోజుల్లో పనులు మొదలు పెడతాం**

గతంలో కార్పొరేషన్ గా ఉన్నప్పుడు పనులను మొదలు పెట్టడం జరిగింది. అయితే జిహెచ్ఎంసిలో విలీనం చేయడం వలన ఆ పనులు రద్దయ్యాయి.మళ్ళీ పలు అభివృద్ధి పనులకు తాజాగా బిల్లులు పెట్టడంతో సుమారు రూ.13 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.వారం పది రోజులల్లో అన్ని పనులను మొదలు పెట్టి పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని సర్కిల్ ఎగ్జిక్యూటివ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నరేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

# బుద్వేల్‌లో విద్యుత్ నిత్యం కోతలు

- **ఎప్పడూ పోతుందో - ఎప్పడూ వస్తుందో తెలియని పరిస్థితి**
- **ఎండకు జనం ఉడికిపోతుంటే**
- **ఏసీ గదుల్లో విద్యుత్ ఉన్నతాధికారులు.?**
- **నరకప్రాయంగా మారిన వైనం**
- **ఉక్కపోతతో జనం విలవిల**
- **బిల్లుల వసూళ్లలో ఉన్న ఉత్సాహం -సరఫరాలో ఎందుకు లేదు?**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 29 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో విద్యుత్ శాఖాధికారుల తీరు 'దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి 'అన్నసామెతను మర్చిపోయి, 'దీపం ఆర్పేసి జనాన్ని ఇబ్బంది పెట్టాలి'అన్న చందంగా మారింది. మండుతున్న వేసవిలో ప్రజలకు ఊరటనివ్వాల్సిన విద్యుత్ శాఖ,అప్రకటిత కోతలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది.అసలు బుద్వేల్‌లో విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో సాక్షాత్తూ ఆ దేవుడికి కూడా తెలియని పరిస్థితి నెలకొంది.ఏసీ గదుల్లో అధికారుల ఉంటే ఉక్కపోతలో జనం విలవిలలాడుతున్నారు. బయట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతుంటే,ఇంట్లో ఫ్యాన్ తిరగక బుద్వేల్ వాసులు ఉడికిపోతున్నారు. పగలు పనులకు వెళ్లి అలసిపోయి రాత్రి పూట ప్రశాంతంగా నిద్రలోకి జారుకుందామంటే, ఆ పరిస్థితి కనపడడం లేదంటున్నారు. ఉక్కపోతకు తోడు దోమల వేధింపులతో చిన్న పిల్లలు,వృద్ధులు అల్లాడిపోతున్నారు.రాత్రంతా నిద్రలేక గ్రామస్థులు రోడ్ల మీద పచార్లు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

**ప్రశ్నిస్తే సమాధానం లేదు - ఫిర్యాదు చేస్తే పట్టించుకోరు**

విద్యుత్ సరఫరా ఎందుకు నిలిచిపోతుందని అధికారులను ప్రశ్నిస్తే,



'టెక్నికల్ ఇష్యూ'అనే ఒకే ఒక్క సాకుతో తప్పించుకుంటున్నారు. బిల్లులు కట్టడంలో ఒక్క రోజు ఆలస్యమైనా నోటీసులు పంపే అధికారులు, గంటల తరబడి విద్యుత్ నిలిచిపోయినప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా.? అని గ్రామస్థులు నిలదీస్తున్నారు.

**సబ్‌స్టేషన్ ముట్టడికి సన్నద్ధం**

ఇకపై విజ్ఞప్తులు చేసే ఓపిక మాకు లేదు.అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే, బుద్వేల్ గ్రామస్థులంతా కలిసి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.మా ఇళ్లలో కరెంటు లేనప్పుడు,మీ ఆఫీసుల్లో లైట్లు ఎలా వెలుగుతాయో చూస్తాం" అంటూ గ్రామస్థులు ఘాటుగా హెచ్చరిస్తున్నారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రమత్తు వదిలి,బుద్వేల్‌లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని,లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటారా.?లేదా అనేది వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది సుమీ.

# డ్రగ్స్ రహిత సమాజం పిల్లల భద్రతతోనే సాధ్యంజారే ఆదినారాయణ...

**అశ్వరావుపేట:ఏప్రిల్29 (డి డి 9 వార్త)**

అన్నపరెడ్డిపల్లి మండలం లో నిర్వహించిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా బాలల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో గౌరవఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు అంతరం మాట్లాడుతూ సైబర్ నేరాలు, యువత భద్రతపై విద్యార్థులకు మరియు తల్లిదండ్రులు మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఏప్రిల్ 27, 2026 నుండి మే 2, 2026 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో బాలల రక్షణ మరియు భద్రతపై (Child Safety & Protection) ప్రత్యేక దృష్టి సాధించి,సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను మరియు పిల్లలను హెచ్చరిస్తూ "Stay Away from Drugs" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని రూపొందించారు, ఈ



కార్యక్రమంలో పోలీస్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# గణేష్ టౌన్‌షిప్‌లో సర్పంచ్‌కు ఘన సన్మానం

**జనగామ ఏప్రిల్ 29(డిడి 9వార్త ) బ్యూరో**



గణేష్ టౌన్‌షిప్ కాలనీలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, పంచాయతీ పాలకవర్గం, నూతన కార్యదర్శి బి. అనిల్ రాజును కాలనీవాసులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుర్రం బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలను నివేదించగా, సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

**బోనకల్,ఏప్రిల్ 29,(డీడీ9 వార్త):**

మండలంలో షైన్ హై స్కూల్లో 10వ తరగతి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ శ్వేత ఆధ్వర్యంలో గంగాధరి యశ్వంత్ 565 మార్కులు,బెజవాడ ఉపేందర్ 546 మార్కులతో ద్వితీయ స్థానంలో,సిహెచ్ కౌశిక్ 544మార్కులు సాధించి విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆన్సర్ పాష వారిని శాలువాలతో సన్మానించి షీల్డ్లు అందజేశారు, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టపడి చదువుతూ మరిన్ని విజయాలు సాధించాలని,తల్లి దండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.షైన్ హై స్కూల్ డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ శ్వేత,అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ముచ్చింతల్ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 29 డిడి 9 వార్త**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామ పంచాయతీలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను పంచాయతీ కార్యదర్శి బి.జ్యోత్స్నకు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. బుధవారం ముచ్చింతల్ గ్రామంలోని పలు అభివృద్ధి పనులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.గ్రామంలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను కంపోస్ట్ యార్డులో శాస్త్రీయంగా వేరు చేయకుండా,నిబంధనలకు విరుద్ధంగా అక్కడే తగులబెడుతున్నట్లు డీపీవో గుర్తించారు. వైకుంఠధామంలోని బోర్ మోటార్ నిరంతరంగా నడుస్తూ ,నీరు వృధాగా పోతున్నా ఎవరూ పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే గ్రామ నర్సరీలోని మొక్కలు సరిగ్గా మొలకెత్తకపోవడం, నిర్వహణ లోపభూయిష్టంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. జ్యోత్స్న తన విధుల్లో పూర్తి నిర్లక్ష్యం వహించినట్లు తేలడంతో,ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేస్తూ రెండు రోజుల్లోగా ఈ లోపాలన్నింటినీ సరిదిద్దుకోవాలని డీపీవో ఆదేశించారు.అదేవిధంగా, పంచాయతీ పనుల పర్యవేక్షణలో విఫలమైనందుకు గాను సర్పంచ్ కె.సుభాష్,మండల పంచాయతీ అధికారి ఎ. రమేష్‌లకు కూడా నోటీసులు జారీ చేసినట్లు సురేష్ మోహన్ తెలిపారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం,మొక్కల పెంపకం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.




## ఎన్యూమరేటర్ల శిక్షణ పూర్తి...జన గణన–2027కు సిద్ధమైన సిబ్బంది

**పాలకుర్తి ఏప్రిల్ 29(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి పది సంవత్సరాలకు నిర్వహించే జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం పాలకుర్తి PMSRI ZPHS పాఠశాలలో నేటితో ముగిసింది ఈ శిక్షణకు పాలకుర్తి డిప్యూటీ తహసీల్దార్ దేవా నాయక్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు ఈ శిక్షణలో గృహాల లెక్కింపు వ్యక్తిగత వివరాల నమోదు డిజిటల్ యాప్ వినియోగం డేటా ఖచ్చితత్వం వంటి అంశాలపై సమగ్ర మార్గదర్శకాలు అందించబడ్డాయి ఈ సందర్భంగా అధికారులు ఎన్యూమరేటర్లకు పలు కీలక సూచనలు చేశారు గృహాల సందర్శన సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం ఎటువంటి సందేహాలున్నా తక్షణమే సూపర్‌వైజర్లను సంప్రదించడం వంటి అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు జనగణన ప్రక్రియను సమయపాలనతో నిబద్ధతతో పూర్తి చేయాలని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికార యంత్రాంగం సూచించింది జనగణన విజయవంతం కావడంలో ఎన్యూమరేటర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు ఈ శిక్షణతో ఎన్యూమరేటర్లు తమ విధుల్లో మరింత సమర్థవంతంగా పనిచేస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు ముగింపు కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు ముఖ్యంగా వేసవి కాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూ, బాధ్యతతో జనగణన విధుల్లో పాల్గొనాలని సూచించారు ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్‌గా వై. నరేందర్ వ్యవహరించి సమగ్ర అవగాహన కల్పించారు ఆయన శిక్షణను ఉపాధ్యాయులు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి
# మోగించిన సింగరేణి పాఠశాల విద్యార్థులు..

- విద్యార్థులకు, అధ్యాపకులకు, స్థానిక యాజమాన్యానికి అభినందనలు & శుభాకాంక్షలు..
- మణుగూరు ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు.




**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త )**

నిన్న విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మణుగూరు సింగరేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయ దుందుభి మోగించడం పట్ల మణుగూరు ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 56 మంది విద్యార్థులు హాజరు కాగా 54 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి ఉత్తీర్ణత సాధించడం అందులో 10 మందికి పైగా విద్యార్థులు 500 మార్కులు దాటి సాధించడం పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావ విద్యా బోధన, పనితీరుకు నిదర్శనం అని ఈ సందర్భంగా అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఏడాది పదవి తరగతి పబ్లిక్ పరీక్షలో కర్నె. తేజసాయి అనే విద్యార్థిని అత్యున్నత ప్రతిభ కనబరచగా, ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శివలింగపురం కు చెందిన యస్ హంస నందిని 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలవగా 545 మార్కులు సాధించి. జి సంకీర్తన రెండవ స్థానంలో నిలవడం, 543 మార్కులు సాధించి కె కృష్ణ కౌశిక్ మూడవ స్థానంలో నిలవడం పాఠశాల ఖ్యాతిని మరింత పెంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ దిశానిర్దేశం, పాఠశాల కరస్పాండెంట్ రమేష్ నిర్దిష్టమైన ప్రణాళికలు, పాఠశాల హెడ్ మాస్టర్ కల్యాణి నిరంతర పర్యవేక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల అంకిత భావ పనితీరు వారి విద్య బోధన ద్వారా మణుగూరు సింగరేణి పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా అద్భుతమైన ఫలితాలు సాధించడం మణుగూరు ఏరియా కు గర్వ కారణమని ఆయన తెలియచేశారు. ప్రతి ఏటా అద్భుతమైన ఫలితాలు సాధిస్తుండటం అభినందనీయమైన అంశం అని ఆయన తెలియచేశారు. అత్యంత క్రమశిక్షణ, పట్టుదల ద్వారా కష్టించి చదివి సింగరేణి పాఠశాలకు మంచి ఫలితాలు సాధించి పెడుతూ పాఠశాల ఖ్యాతిని నలుమూలల చాటి చెపుతున్న విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు, స్థానిక యాజమాన్యం కు అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉండి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలను సాధిస్తున్న విద్యార్థులను యాజమాన్యం ప్రత్యేకంగా గుర్తించి ప్రథమ స్థానాల్లో నిలిచే విద్యార్థిని విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని, ఉన్నత చదువులు చదువుకోవడానికి యాజమాన్యం తరుపున వారికి మరింత ప్రోత్సాహం అందించడం మూలంగా విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి వారి ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు పడతాయి అని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యంత అద్భుతమైన ప్రతిభ కనబరించిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు,అధ్యాపకులకు, తోడ్పాటు అందించిన మణుగూరు సింగరేణి యాజమాన్యం వారికి మణుగూరు టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పాలడుగు వెంకటకృష్ణ

**గోవిందరావుపేట, ఏప్రిల్ 29( డి డి 9వార్త)**



పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మంత్రి, సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బుధవారం మండలంలోని పసర, చల్వాయి, గోవిందరావుపేట, గాంధీనగర్, దుంపెల్లిగూడెం, కర్లపల్లి, ముత్తాపూర్ గ్రామాలకు చెందిన అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న వేళ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. పేదల ఆరోగ్య రక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తుండగా, అదనంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెడికల్ ఖర్చులకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.

గోవిందరావుపేట మండల పరిధిలో మొత్తం 21 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల 45 వేల 500 రూపాయల చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పుట్టుకే పేద ప్రజల సంక్షేమం కోసమని, సామాన్యుడి కుటుంబంలో ఆరోగ్య భరోసా నింపడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, చల్వాయి సర్పంచ్ మేకల రాధ-సుదర్శన్, పసర సర్పంచ్ భూక్యా సుమలత, ఉపసర్పంచ్ సప్పిడి సంజన-సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో ముందస్తు అరెస్టుల ఆరోపణ

**జనగామ ఏప్రిల్ 29 (డిడి 9 వార్త )బ్యూరో**




బీఆర్ఎస్వీ నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల తిరుమల్ రెడ్డి, మాజీ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.8 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్వీ రాష్ట్ర పిలుపు మేరకు విద్యాసంస్థల బంద్ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామునే ముందస్తుగా తమను అరెస్టు చేసి జనగామ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, విద్యార్థులతో విభేదించిన ప్రభుత్వాలు నిలబడలేదని పేర్కొన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## చల్వాయి,జడ్‌పీహెచ్ఎస్ లో వరుసగా వంద శాతం
# ఉత్తీర్ణతతో ప్రభుత్వ విద్యకు గర్వకారణం

- ప్రధానోపాధ్యాయులు : కాటం మల్లారెడ్డి.

**గోవిందరావుపేట, ఏప్రిల్ 29 (డిడి 9 వార్త)**



జడ్‌పీహెచ్ఎస్ చల్వాయి పాఠశాల ఈ విద్యాసంవత్సరంలో మరోసారి అద్భుత ఫలితాలతో విద్యారంగంలో తన ప్రత్యేకతను చాటుకుంది. పదో తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 24 మంది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. వరుసగా వంద శాతం ఫలితాలను నమోదు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల సత్తా ఏమిటో మరోసారి నిరూపించారు. ఈ ఫలితాల్లో వీసం పూజ 552 మార్కులతో పాఠశాల స్థాయిలోనే కాకుండా లోకల్ బాడీ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల స్థాయిలో తొలి స్థానం సాధించి చల్వాయి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. కే. రామ్ చరణ్ 525 మార్కులతో ద్వితీయ స్థానం, డి. సాహితీ 516 మార్కులతో తృతీయ స్థానం, ఎ. సంతోష్ 514 మార్కులతో నాల్గవ స్థానం సాధించి పాఠశాల విజయ పతాకాన్ని మరింత ఎగురవేశారు. అంతేకాకుండా 500కు పైగా మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులు పాఠశాల ప్రతిభను ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టారు. ఈ విజయోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ కాటం మల్లారెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ, "విజయం అనేది యాదృచ్ఛికం కాదు.. కష్టపడి సాధించిన ఫలితం" అని పేర్కొన్నారు. మండలంలో ప్రథమ స్థానం సాధించిన వీసం పూజను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సోలిపురం చంద్రారెడ్డి, రమాదేవి, శ్రీనివాసరావు, చాప బాబు, రమణమూర్తి, శంకరయ్య, శ్రీదేవి, సుధాకర్, సారయ్య, అన్నపూర్ణ, సమ్మయ్య, అవంతిక వెంకటేష్ తదితరులు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. "పాఠశాల విజయాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది.. గురువుల మార్గదర్శకత ఉంటే విజయం అనివార్యం" అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

- **సైబర్ క్రైమ్ ,డ్రగ్స్ రహిత గ్రామాలను నిర్మిద్దాం**
- **జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఈ.పీ. ప్రేమలత**



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము మరియు ములుగు పోలీసు వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ముడతనపల్లి మోహన్ అధ్యక్షతన బాలల భద్రత మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలలో భాగంగా సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత మాట్లాడుతూ గ్రామంలో బాలలందరూ చదువుకోవాలని, చిన్న వయసులో బాల్య వివాహాలను జరిపించినా, బాలలను పనులలో పెట్టినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు,

సైబర్ క్రైమ్ వలన ఎంతో మంది ఆర్థికంగా నష్ట పోతున్నారని, సోషల్ మీడియాలో ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యల పట్ల, అక్రమ రవాణాకు కూడా పిల్లలు గురవుతున్నారు, అని వివరించడం జరిగింది,అలాగే సురక్షిత మైనా బాల్యమే సురక్షిత సమాజ నిర్మాణానికి పునాది అని అన్నారు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ అనేవి చిన్నారుల ఉన్నతిని నిరోధిస్తాయి కావున, సమాజం లో అందరూ వీటి నిర్మూలన కొరకు బాధ్యతగా పాటుపడాలని సూచించారు,

ములుగు ఎస్సై ఉపేందర్ రావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి పిలుపునిచ్చారు, డ్రగ్ రహిత గ్రామాలుగా మారుమూల గ్రామాల్లో కూడా గంజాయి వంటి మత్తు పదార్థాలు విరివిగా పంపిణీ అవుతున్నాయని, మత్తుపదార్తాలు మనిషిని పశువును చేస్తాయని, డ్రగ్స్ అనేవి మనిషిని మృగంలా మార్చే ఉత్ప్రేరకాలు అని అన్నారు,యువత, పిల్లలు మత్తుపదార్తాల జోలికి పోవద్దని హెచ్చరించారు. ఇలాంటివాటి సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు,

ICDS supervisor రమాదేవి గారు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చిన్నారుల్లో పోష్టికాహార లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని చిన్న వయసులోనే వీటిని గుర్తించి తగిన చికిత్స చేయించుకున్నట్లయితే భవిష్యత్తులో వచ్చే పెద్ద పెద్ద అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు, పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల ఎదుగుదలకోసం అంగన్వాడి కేంద్రం ద్వారా కృషిచేయడం జరుగుతుందని, అవసరం మేరకు వారికి ప్రత్యేక శ్రద్ధ, పౌష్టికాహారం అందించడం జరుగుతున్నదని అన్నారు, బాల్య వివాహం, బాలల హక్కులు, మత్తుమందు నివారణ విషయాలపై జిల్లా పౌర సంబంధాల శాఖ సాంస్కృతిక సారథి రావుల శంకర్ కళాబృందం వివిధ పాటల ద్వారా చైతన్య పరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు గ్రామ ఉప సర్పంచ్ మానస, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, బండారి జ్యోతి, టేకుమట్ల సంధ్య, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.





# నూతన వధూవరులకు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వాదం

**పాలకుర్తి ఏప్రిల్ 29(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన నూతన వధూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు

ఇటీవల వివాహం చేసుకున్న మోలుగురి దేవయ్యగౌడ్ - పద్మ & పూలమ్మ గారి కుమారుడు దిలీప్ - రమ్యశ్రీ, అలాగే మోలుగురి హేమలత - శ్రీనివాస్ గౌడ్ గారి కుమారుడు ప్రశాంత్ - రమ్య దంపతులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వధూవరులు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో సంతోషభరితమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు వారి జీవితం ఆనందం ఐశ్వర్యం అభివృద్ధితో నిండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భానుడి భగభగ లతో మండుతున్న ఎండలు అల్లాడిపోతున్న ప్రజలు..

- **నిప్పల గుండం లా భద్రాద్రి జిల్లా..**
- **చిన్న పిల్లలు,వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచన..**
- **అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని అధికారుల హెచ్చరిక.**

**మణుగూరు. ఏప్రిల్ 29 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఏప్రిల్ నెలనుండే ఎండలు మండిపోతుండడంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రతీ రోజూ దాదాపు 40 డిగ్రీల నుండి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏప్రిల్ నెలలోనే ఇలా ఉంటే ఇక మే నెల పరిస్థితి ఎలా ఉంటుందో అని జనం భయపడిపోతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపుగా పది మంది వరకు ఇప్పటికే వడదెబ్బతో మృతి చెందడం జరిగింది. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది. సహజ సిద్ధ పానీయాలైన కొబ్బరినీరు,పుచ్చకాయ & నిమ్మరసం, మజ్జిగ వంటివి తీసుకుంటే శరీరానికి అవసరమైన ఎలెక్ట్రొలైట్స్ అందుతాయని పేర్కొంది. ఇవి తీసుకోవడం వలన శరీరాన్ని చల్లబరచి కోల్పోయిన శక్తిని తిరిగి ఇస్తాయని వివరించింది. నేచురల్ డ్రింక్స్ తో ఎండదెబ్బ నుండి రక్షణ పొందాలని ఆరోగ్య శాఖ సూచించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎండల తీవ్రత ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున వడగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బాగా వేడిగాలులు వీచే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని,తప్పనిసరిగా రావలసి వస్తె తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలైనంతవరకు రాత్రి పూట ప్రయాణాలనే చేయాలని, పగటి పూట కాటన్ దుస్తులనే ధరించాలని, ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని అధికారులు తెలిపారు.





## పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు

- **తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు లింగందన గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకట్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఏప్రిల్29):::**

పదవ తరగతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. కృషి పట్టుదలతో మీరు సాధించిన విజయం అభినందనీయం. గురువులు చెప్పిన శాలను నేర్చుకుని పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవడం శుభపరిణామం అన్నారు. చదువును ప్రోత్సహించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు

ఈ విజయంతో ఇక్కడే ఆగిపోకుండా భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలన్నారు. టెన్త్ ఫెయిల్ అయిన విద్యార్థులు బాధపడాల్సిన పనిలేదని ఓటమి గెలుపుకు నాంది అని వారు రాబోయే పరీక్షలలో తమ సత్తా చాటుకుని అవకాశం ఉందని పేర్కొన్నారు..

## పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన భారతీ విద్యా నికేతన్ విద్యార్థులు..

- **వెంకటాపురం మండల టాపర్ గా భారతీయ విద్యానికేతన్ విద్యార్థి..**

**ఏప్రిల్ 29 డిడి9 వార్త వెంకటాపురం.**

బుధవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఫలితాల్లో వెంకటాపురం భారతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 21 మంది విద్యార్థులు హాజరుకాగా 100% 21 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించడం 10 మందికి పైగా విద్యార్థులు 500 మార్కులు దాటి సాధించడం పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావ విద్యా బోధన, పనితీరుకు నిదర్శనమని ఈ సందర్భంగా అధ్యాపకులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జని సుజాత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వెంకటాపురం కు చెందిన తమ విద్యార్థి గడ్డం యువరాజ్..553 మార్కులు సాధించి వెంకటాపురం మండల టాపర్ గా నిలిచాడు అని, వెంకటాపురం మండల ద్వితీయ స్థానాన్ని భారతి విద్యానికేతన్ విద్యార్థిని ములకల కావ్య శ్రీ 551 పూజారి భవిత 549, యాల రమ్య నాగశ్రీ 541, శుద్ధపల్లి శశాంక్ 541 అత్యధిక మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉండి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను యాజమాన్యం ప్రత్యేకంగా గుర్తించి ప్రథమ స్థానాల్లో నిలిచే విద్యార్థిని, విద్యార్థులను మరింత ప్రోత్సహించి, ఉన్నత చదువులు చదువుకోవడానికి యాజమాన్యం తరపున వారికి మరింత ప్రోత్సాహం అందించడం మూలంగా విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యంత అద్భుతమైన ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులకు వారికి తోడ్పాటు అందించిన విద్యార్థుల తల్లి దండ్రులకు హృదయపూర్వక అభినందనలను ఆమె తెలియజేశారు.










# పది ఫలితాల్లో షైన్ హై స్కూల్ ప్రభంజనం

- ఉత్తమ ఫలితాల సాధనలో మండలంలో మరోసారి పై చేయి
- 500పైన మార్కులు సాధించిన 17 మంది విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ అన్సర్ పాషా



**బోనకల్,ఏప్రిల్ 29,(డీడీ9 వార్త):**

పది ఫలితాలలో షైన్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. గురువారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలో వున్న ప్రైవేట్ స్కూల్స్ అన్నిటిలో షైన్ హై స్కూల్ ప్రధమ స్థానంలో నిలిచింది.గంగాధరి యశ్వంత్ 565 మార్కులు,బెజవాడ ఉపేందర్ 546 మార్కులతో ద్వితీయ స్థానంలో,సిహెచ్ కౌశిక్ 544మార్కులు సాధించి తృతీయ స్థానం లో నిలిచారు. వీరితో పాటు 17 మంది విద్యార్థులు 500పైన మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు.100 కి 100 శాతం పిల్లలు ఉత్తీర్ణతలో షైన్ హై స్కూల్ టాప్ ప్లేస్ లో నిలిచింది.ఈ సందర్భంగా కరెస్పాండంట్ షేక్.అన్సర్ పాషా టాప్ ర్యాంకు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి విద్యార్థులకి అభినందనలు తెలిపారు, వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. షైన్ హై స్కూల్ డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ శ్వేత,అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.




# పది ఫలితాల్లో రాహుల్ విజ్ఞాన్ విజయ పరంపర

**చర్ల, ఏప్రిల్ 29 (డిడి 9వార్త)**

తెలంగాణాలో బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. పి.నిషాంత్ రెడ్డి (573) మార్కులతో ప్రథమ స్థానం (చర్ల మండల స్థాయిలో ద్వితీయ స్థానం) ఎం.మెహ రాజ్ (566) మార్కులతో ద్వితీయ స్థానం, పి.సాయి తేజ (558) మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం 63 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 500 కు పైగా మార్కులు 16 మంది విద్యార్థులు సాధించారు. 450 నుండి 499 మార్కులు 18 మంది విద్యార్థులు సాధించారు. 400 నుండి 449 వరకు మార్కులు 23 మంది విద్యార్థులు సాధించారు. 350 నుండి 399 వరకు మార్కులు 5 గురు విద్యార్థులు సాధించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి. ఎన్.కుమార్, డాక్టర్ డి.ప్రతిభ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాస్త్రి, ప్రిన్సిపాల్ వర్మ రాజు, వైస్ ప్రిన్సిపల్ ఎంవీఎల్ నరసింహారావు, ఉపాధ్యాయ బృందం, స్థానికులు అభినందించారు.

# నాంచారమ్మ జాతరకు సర్వం సిద్ధం...

- రేపటి నుంచి జాతర...
- కాకతీయుల కాలంలో నిర్మించబడిన పంచకూటాలయం
- పునర్నిర్మాణం పేరుతో ఆలయాన్ని విప్పి కుప్ప పెట్టిన పురావస్తు శాఖ..
- ఎరుకలను ఏకం చేసి 2018 నుంచి జాతర నిర్వహిస్తున్న లోకిని రాజు
- నాలుగు రాష్ట్రాల నుంచి తరలి రానున్న ఎరుకల కులస్తులు



**డి డి 9 వార్త, వెంకటాపూర్ :**

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమికి వైభవంగా నిర్వహించబడే ఎరుకల నాంచారమ్మ జాతరకు సర్వం సిద్ధమైంది. మే 1 నుంచి వారం రోజుల పాటు జాతరను నిర్వహించేందుకు ఎరుకల కులస్తులు ఏర్పాట్లు చేశారు. తెలుగు జాతిని ఏకం చేసి పరిపాలించిన కాకతీయుల కాలంలో రామప్ప దేవాలయం తో పాటు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల్లో 800 సంవత్సరాల క్రితం ఎరుకల నాంచారమ్మ పంచకూటాలయం దేవాలయం నిర్మించబడింది. అరుదైన నల్లసేనపురాయితో చెక్కబడిన ఐదు శివలింగాలను ఇతర అద్భుతమైన శిల్పాలను పునర్నిర్మాణం పేరుతో పురావస్తు శాఖ అధికారులు రామానుజపూర్ గ్రామ సమీపానికి తరలించారు. తర్వాత కాలంలో పట్టించుకోకపోవడంతో భవిష్యత్ తరాలకు అందించాల్సిన అరుదైన శిల్ప సంపద కాలగర్భంలో కలిసిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**2018 నుంచి జాతర నిర్వహణ**

ఎరుకల నాంచారమ్మ దేవాలయంగా పిలుచుకునే పంచకూటాలయాన్ని పంట పొలాల మధ్య ఉండడంతో ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరుకల కులస్తులను ఏకం చేసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు 2018 ఏప్రిల్ 29న మొదటిసారి నాంచారమ్మ జాతరను నిర్వహించారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ వారి సహకారంతో జాతరకు ప్రతి ఏడాది కావలసిన సౌకర్యాలను మెరుగుపరుస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహిస్తున్నారు. తక్కువ జనాభా కలిగిన ఎరుకల కులస్తులు తమ ఆరాధ్య దైవం దర్శనం కోసం ప్రతి సంవత్సరం రామానుజాపూర్ తరలివస్తున్నారు.

**నాలుగు రాష్ట్రాల నుంచి తరలి రానున్న భక్తులు**

వైవిధ్యమైన జీవన విధానం కలిగిన ఎరుకల కులస్తులు జాతరలో సందడి చేస్తారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ ,మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి సైతం నాంచారమ్మకు మొక్కులు చెల్లించుకునేందుకు ప్రతి ఏడాది ఎరుకల కులస్తులు తరలివస్తున్నారు. మొదటి రోజు జాతరలో లక్ష్మీదేవి పేట గ్రామం నుంచి డప్పు చప్పుల్లు, నాంచారమ్మ , ఏకలవ్యుని వేషధారణలతో రామానుజాపూర్ వరకు తరలివస్తారు. అక్కడ నుంచి శివసత్తుల పూనకాలు, భక్తుల సందడి మధ్య నాంచారమ్మ జాతర వరకు తరలి వెళ్తారు. ఎరుకల కులస్తులు ఆచారాల ప్రకారం నాంచారమ్మ కు మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జాతరను నిర్వహిస్తుండగా కుర్రో కుర్రు..అంటూ సోది (భవిష్యత్) చెప్పేందుకు ఎరుకల యువతులు, మహిళలు, వృద్ధులు నాంచారమ్మ వేషధారణలతో సందడి చేస్తారు. లిపిలేని వీరి భాష ప్రత్యేకంగా ఉంటుంది. రామానుజాపూర్ గ్రామము నుంచి రెండు కిలోమీటర్ల దూరం వరకు భక్తులతో కలిసి సందడిగా తరలి వెళ్తారు. వారం రోజుల పాటు చుట్టుపక్కల



గ్రామాల ప్రజలు నాంచారమ్మకు మొక్కులు చెల్లిస్తారు. తిరుగువారం ఎరుకల కులస్తులు ప్రత్యేకమైన మొక్కులు చెల్లించడంతో జాతర ముగుస్తుంది.

**ప్రతి ఏటా పెరుగుతున్న భక్తులు..**

నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేల వంటి విఐపి మంత్రి సీతక్కలతోపాటు గత సంవత్సరం మాజీ సీఎం కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సంవత్సరం మరి కొంతమంది వీఐపీలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. నాంచారమ్మ తల్లి అనుగ్రహంతో కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం వల్ల క్రమంగా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుంది. దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు.

# ముష్కిన్ చెరువులో నిర్మాణాలు వద్దు

- 10 రోజులు గడువిచ్చిన హైడ్రా అధికారులు
- తాత్కాలిక షెడ్డుల్లో ఉన్నవారితో నేరుగా చెప్పిన హైడ్రా
- ఎఫ్టీఎల్ పరిధిని పరిరక్షించేందుకు హైడ్రా చర్యలు



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 29 డిడి 9**

మీరంతా ముష్కిన్ చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నారు. ఇక్కడ తాత్కాలిక షెడ్డుల్లో ఉంటున్నారు,మిమ్ములను పావులుగా వాడుకుని చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న భూములను కొట్టేయాలని కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారు.నిర్మాణ వ్యర్థాలు,మట్టి పోసి,చెరువు స్వరూపాన్ని మార్చేసి బడా నిర్మాణాలు చేపట్టాలని చూస్తున్నారు.ఇంటింటికీ వెళ్లి సేకరించిన చెత్తను తెచ్చి చెరువు పరిధిలో వేస్తున్నారు. ఇక్కడే చెత్తను వేరు చేసి వ్యర్థాలను చెరువులోకి వదిలేస్తున్నారు.దీంతో చెరువు కలుషితమవుతోంది. ఇక్కడ ఉన్న తాత్కాలిక షెడ్డులు (నివాసాలు), దుకాణాలను పెట్టించి,వారి ఆక్రమణలను తొలగించకుండా అడ్డుగా మిమ్ములను ముందుంచుతున్నారు. చెరువు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మీరంతా ఖాళీ చేస్తే,చెరువును అభివృద్ధి చేయాలని చూస్తున్నాం.ఇక్కడ చెరువు అభివృద్ధి పనులు చేసేవారికి ఆటంకాలు కల్పించవద్దని రంగారెడ్డి జిల్లా,గండిపేట మండలం,నార్సింగి విలేజ్‌కు దగ్గర్లోని ముష్కిన్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో తాత్కాలిక షెడ్డుల్లో ఉన్న వారికి హైడ్రా అధికారులు బుధవారం చెప్పారు. మీకు 10 రోజులు సమయం ఇస్తున్నాం, ప్రత్యామ్నాయం చూసుకుని చెరువు ఎఫ్టీఎల్ పరిధిని ఖాళీ చేయాలని సూచించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య,హైడ్రా ఏసీపీ తిరుమల్,ఇరిగేషన్ శాఖ డీఈ రమాదేవితో పాటు పలువురు హైడ్రా అధికారులు, రెవెన్యూ,ఇరిగేషన్ అదికారులు అక్కడ తాత్కాలిక షెడ్డులు వేసుకుని నివాసముంటున్న వారితో మాట్లాడారు.పేదలను, అమాయకులను అడ్డంపెట్టుకుని ఆక్రమణలకు పాల్పడుతున్న వారిని కూడా హెచ్చరించారు.ఎఫ్టీఎల్ పరిధిని ఖాళీ చేయాలని 6 నెలలుగా హెచ్చరించినా పట్టని ఆక్రమణదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**52.20 ఎకరాలు ముష్కిన్ చెరువు ఎఫ్టీఎల్**

చుట్టూ వేలాది నివాసాలు లక్షలాది మంది తిరిగాడే ప్రాంతంలో ఉన్న ఒక్కగానొక్క ముష్కిన్ చెరువు ఎఫ్టీఎల్ పరిధి 52.20 ఎకరాలు, చెరువును ఆక్రమించి నిర్మాణ వ్యర్థాలతో నింపేసి తాత్కాలిక షెడ్డులతో కబ్జా చేయాలనుకునే వారి కుట్రలను అడ్డుకట్ట వేయాలని నిర్ణయించింది.చెరువు చెంతనే చెత్తను వేరు చేసే యూనిట్లకు అద్దెకు ఇచ్చి ముష్కిన్ చెరువును మురికి కూపంగా మార్చడాన్ని సిరియస్‌గా పరిగణించింది. బడాబాబుల కబ్జాలకు కార్మికులు,సామాన్యలు బలి కావద్దు అంటూ విజ్ఞప్తి చేసింది. హెచ్ఎండీఏ నిర్ధారించిన మేరకు ముష్కిన్ చెరువు ఎఫ్టీఎల్ పరిధి 52.20 ఎకరాలు,ఇందులో పయనీర్స్ సంస్థ 18 ఎకరాల వరకూ తమదంటూ వాదిస్తూ వస్తోంది. రైతులకు చెందినది 12 ఎకరాల వరకూ ఉంది. వీటికి తోడు మరో 4.20 ఎకరాలు వేర్వేరు వ్యక్తులు క్లైమ్ చేస్తున్నారు.ఇలా మొత్తం 34.20 ఎకరాలు చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోనిదే అని హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం తేలుతుంది. శిఖం సర్కారీ ల్యాండ్ 21 ఎకరాల మేర ఉంది.ఇక బఫర్ తో కలిపితే ముష్కి చెరువు 62 ఎకరాల వరకూ ఉంటుంది. గతంలో బఫర్ జోన్లో నిర్మించిన ప్రహరీని రెవెన్యూ అధికారులు కూల్చివేసిన కూడా పట్టించుకోకుండా చెరువులో మట్టిని నింపుతూ ఎఫ్టీఎల్ పరిధిలోనే నిర్మాణాలు చేపట్టడానికి బడా నిర్మాణ సంస్థ సిద్ధమవుతుందని,వరద నీరు రాకుండా కాలువలను మూసేసి నిర్మించిన ప్రహరీని అక్కడి స్థానికులు చూపించారు.

**స్థానికుల హర్షం**

సకల జీవకోటికీ ప్రాణాధారమైన చెరువును కాపాడుతున్న హైడ్రాకు ధన్యవాదాలు.చెరువు కబ్జాల పాలవుతోందని ఫొటోలు, సాక్ష్యాలతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశాం. మట్టి నింపుతున్న వైనాన్ని వీడియోను చూపించాం. వెంటనే హైడ్రా అధికారులు వచ్చి పరిశీలించారు.చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో బండ్ నిర్మాణం చేపడితే అడ్డుకున్నారు.ఇప్పుడు 52 ఎకరాల మేర చెరువు అభివృద్ధి జరగడానికి చర్యలు తీసుకున్నారు.హైడ్రాకు ధన్యవాదాలు.హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.






# శంషాబాద్‌లో నకిలీ 'ఆపిల్' గుట్టురట్టు

- **ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్**
- **రిమాండ్ తరలింపు,కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**శంషాబాద్,ఏప్రిల్ 29 (డిడి 9 వార్త**

ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులను విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న భారీ ముఠాను శంషాబాద్ ఆర్జీఐ పోలీసులు పట్టుకున్నారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో భారీగా డూప్లికేట్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మీడియా సమావేశములో వివరాలను వెల్లడించిన ఎసిపి. నిందితులు అంతర్జాతీయ బ్రాండ్ అయిన ఆపిల్ పేరుతో నకిలీ ఐఫోన్లు,ఎయిర్ పాడ్స్ మరియు వాచ్‌లను తయారు చేసి, మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.నకిలీ వస్తువులను అసలైనవిగా నమ్మించి అమాయక ప్రజలకు అంటగడుతున్నారు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు. నిందితుల వద్ద నుండి 2 నకిలీ ఐఫోన్లు,14 ఎయిర్ పాడ్స్,14 డూప్లికేట్ ఆపిల్ వాచ్‌లతో పాటు అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ నకిలీ ఉత్పత్తులు ఎక్కడి నుండి సరఫరా అవుతున్నాయి.? ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా సూత్రధారులు ఉన్నారా.? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసి మోసపోవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.ఎక్కడైనా అనుమానాస్పదంగా ఇలాంటి విక్రయాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# కడవేరుగులో విజయదుర్గాదేవి ప్రతిష్ట మహోత్సవం

**జనగామ ఏప్రిల్ 29(డిడి 9 వార్త ) బ్యూరో**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో శ్రీ విజయదుర్గాదేవి సహిత నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





మహోత్సవానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.

## వెంకటాపురంలో పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన
# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు..

- **మండలంలో అన్ని పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత**

**ఏప్రిల్ 29 డిడి9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో విడుదలైన 10వతరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన టాపర్స్ వివరాలను మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి. సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. ఈ ఫలితాల్లో వై. చరణ్య లక్ష్మి (వెంకటాపురం), జి. యువరాజ్ (భారతి స్కూల్) ఇద్దరూ 553 మార్కుల తో మొదటి స్థానంలో నిలిచారు. పి. నిహారిక (జడ్పీఎస్ఎస్ వెంకటాపురం) 552 మార్కులతో రెండో స్థానం సాధించగా, బి. ప్రసన్న 548 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఇదిలా ఉండగా, జెడ్పిహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో తెలుగు మీడియం 58/58 మంది, ఇంగ్లీష్ మీడియం 78/78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100% ఫలితాలు నమోదు చేశారు. అలాగే జడ్పీఎస్ఎస్ ఆలుబాక (36/36), ఏహెచ్ఎస్ లక్ష్మీనగరం (45/45), ఏహెచ్ఎస్ చిరుతపల్లి1 (43/43), చిరుతపల్లి2 (20/20),కే.జీ.బీ.వీ (27/27), స్కూల్ (19/19) విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని అన్ని పాఠశాలలు శాతం వందకు వంద ఉత్తీర్ణత నమోదు చేసి విజయకేతనం ఎగురవేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారి అభినందనలు తెలిపారు.









## పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ దంపతులు

- **గ్రామంలో విద్యాభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తుంది**

**బోనకల్,ఏప్రిల్29,(డీడీ9 వార్త ):**

పదవ తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహం నింపేలా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి,ఉప సర్పంచ్ బానోతు కొండ సందేశం అందించారు.పరీక్షల్లో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్కులు అనేవి విద్యార్థుల జీవితాన్ని నిర్ణయించే ఒక భాగం మాత్రమే కొంతమంది విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చినా,మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలి. ఉన్నత విద్యను కొనసాగిస్తూ తమ లక్ష్యాలను సాధించాలి అని సూచించారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రులు మరియు గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, విద్యార్థులు మంచి దారిలో ముందుకు సాగేందుకు కుటుంబ సభ్యులు, గురువులు అండగా నిలవాలి. వారి ప్రోత్సాహం,మార్గదర్శనం ఉంటే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారు అని అన్నారు.

అదేవిధంగా బోనకల్ గ్రామంలో విద్యాభివృద్ధి కోసం గ్రామపంచాయతీ పాలకవర్గం సాయి శక్తులతో కృషి చేస్తోందని వారు తెలిపారు. గ్రామంలోని విద్యా వసతులను మెరుగుపరచడం, విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జోరు

- **విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మండల విద్యాశాఖ అధికారి డి పుల్లయ్య**



**బోనకల్,ఏప్రిల్ 29,(డీడీ9 వార్త):**

మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయి మార్కులు సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.మండల పరిధిలోని ఆల్లపాడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన టి భాను ప్రకాష్ 560 మార్కులతో ప్రభుత్వ విభాగంలో టాపర్ గా నిలవగా, రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి చంద్రిక 546 మార్కులు సాధించి ప్రభుత్వ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది,ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం మధువిక 542 మార్కుల స్వాధించి తృతీయ స్థానంలో నిలిచింది. వీరితోపాటు మరి కొంతమంది విద్యార్థులు ఉత్తమ మార్కులతో ప్రతిభను చాటుకున్నారు. మొత్తం 201 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా వీరిలో 191 మంది ఉత్తీర్ణత సాధించి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి 91% ఉత్తీర్ణత సాధించినట్లు పుల్లయ్య తెలిపారు.





## జనగామకు గర్వకారణం... అక్షరసాయి రాష్ట్రంలో 5వ ర్యాంక్

- **జీవిలికపల్లి రాంచందర్, కవిత సంతోషం వ్యక్తం**
- **కూతురు రాష్ట్ర స్థాయి ర్యాంక్‌పై కుటుంబంలో సంబరాలు**
- **కష్టానికి ఫలితం వచ్చిందన్న తల్లిదండ్రులు**



**జనగామ, ఏప్రిల్ 29 (డిడి 9 వార్త) బ్యూరో**

జనగామ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతురాలు జీవిలికపల్లి అక్షరసాయి తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని విజయరత్న హై స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న ఆమె మొత్తం 600 మార్కుల్లో 592 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చింది. అన్ని విషయాల్లో A1 గ్రేడ్‌లు సాధించడం విశేషం. తెలుగు, హిందీ, గణితం విషయాల్లో పూర్తి 100 మార్కులు సాధించగా, సైన్స్‌లో 99, సోషల్‌లో 97 మార్కులు సాధించింది. కృషి, పట్టుదలతో చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అక్షరసాయి నిరూపించింది.

తన విజయంపై తల్లిదండ్రులు జీవిలికపల్లి రాంచందర్, కవిత ఆనందం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో చదివిన ఫలితమే ఈ ర్యాంక్ అని పేర్కొన్నారు. కూతురు రాష్ట్ర స్థాయి విజయం సాధించడంతో కుటుంబంలో సంబరాలు నెలకొన్నాయి. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకమే ప్రధాన కారణమని అక్షరసాయి తెలిపింది. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, జనగామ ప్రాంత ప్రజలు ఆమెను అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.